నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 06. 2025 | www.navatelangana.com

వీక్షణ ఎడిటర్ బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

వీక్షణ ఎడిటర్ వేణుగోపాల్ ను మెర్సీ మార్గరేట్లను బెదిరించిన మూకలపై చర్య తీసుకోవాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. .బుక్ ఫెయిర్ లో వివిధ ఆలోచనలు వారి పద్ధతుల్లో వ్యక్తీకరించిన పుస్తకాలను అమ్మకానికి పెట్టారని. అందులో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత ప్రచార పుస్తకాలు ఉన్నాయని .ఆ భావాల్లోని అశాస్త్రీయతను వ్యతిరేకించే పుస్తకాలు, అభ్యుదయవాద సాహిత్య పిల్లల పుస్తకాలు, ఆంగ్ల నేర్చుకోవడానికి కావలసిన పుస్తకాలు ప్రదర్శించబడ్డాయని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో వారి భావాల వ్యక్తీకరణకు సంబంధించిన స్వేచ్ఛ హక్కు రాజ్యాంగం కల్పించబడిందన్నారు. హిందూ మత వ్యతిరేక పుస్తకాలను వీక్షణం స్టాటలలో అమ్ముతున్నారనే నెపంతో వేణుగోపాల్ దగ్గరకు ఆర్‌ఎస్ మూకాలు వెళ్లి బెదిరించి దాడి చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉచ్చల జలదితరంగా పుస్తక రచయిత్రి మెర్సీ మార్గరెట్ పై కూడా సోషల్ మీడియా ద్వారా యూట్యూబ్ల ద్వారా అత్యంత జుగుప్సాకరంగా ఆర్‌ఎస్‌ఎస్ మూకలు దాడి చేస్తున్నాయని తెలిపారు. వారిద్దరినీ హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నారని, ప్రగతిల భావాలను సమాజంలో దుష్టత్వాలపై చైతన్యం తీసుకురావడానికి కవులు, కళాకారులు ప్రచారం చేసుకునే హక్కు అందరికీ ఉందన్నారు. ఆ భావాలను నిర్మూలించాలని రచయితలను కవులను భయపెడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ మూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గార్లపాడును మండలంగా ప్రకటించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గార్లపాడును మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వరదగాలన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోయిన వెంకటయ్య అన్నారు. ఆదివారం గార్లపాడు చౌరస్తాలో జేపీసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపి, పోరాటానికి సంఘీభావం తెలుపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా మండల కేంద్రానికి అర్హతలు ఉన్న గార్లపాడు లో మండలం చేస్తామని ఎమ్మెల్యే వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అసెంబ్లీలో కూడా చర్చ జరిగిందని, కొత్త మండలాల ఏర్పాటులో మొదటగా మహబూబ్ నగర్ జిల్లాలోని కోయిలకొండ మండల పరిధిలోని గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. మండల పోరాట జేపీసీ కో కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, ఆంజనేయులు, మొగులయ్య ,అబ్దుల్ హాజీ ,శాంతప్ప, రాములు ,చెన్నయ్య, వెంకటయ్య, సుభాన్ నారాయణ తదితరులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నేడు, రేపు కొల్లూరులో ఫూలే,అంబేద్కర్ వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ- నవాబ్ పేట

కొల్లూరు గ్రామంలో పూలే అంబేద్కర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో సీజన్ 4 వాలీబాల్ ఓపెన్ టు ఆల్, రూరల్ విభాగంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పూలే అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు విస్లావత్ చందర్ నాయక్,ఎస్.రమేష్ మహమ్మద్ ఖాజామైనోద్దీన్, కె.కృష్ణగౌడ్ తెలిపారు.6 7 తేదీలలో రెండు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఓపెన్ టు ఆల్ మొదటి విజేతలకు 30 వేల రూపాయలు యస్.రమేష్ లంబ వెంకటయ్య,ద్వితీయ విజేతలకు 15వేల రూపాయలు ఆగిర్యాల బాల్ రెడ్డి ప్రతాప్ లు,తృతీయ విజేతలకు మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్య రఘు10వేల రూపాయలు,రూరల్ విభాగంలో మొదటి విజేతకు 10వేల రూపాయలు, ద్వితీయ విజేతకు5వేల రూపాయలు పూలే అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. షీల్డ్, మెమొంటో బహుకరణ మాజీ సర్పంచ్ గుండు లక్ష్మీనరసింహారాజు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం,క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందించడం కోసం టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు మండల అధికారులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు శ్రీలక్ష్మీ నివాస ఇండస్ట్రీస్ యజమానులు కొల్లూరు మధుకుమార్, రవికుమార్ భోజన వసతి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ టోర్నమెంట్ కొల్లూరు గ్రామంలో ఉన్న ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధుల,యువకుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఆటో కార్మికులకు రూ. 12 వేల ఆర్థిక సాయం ఇవ్వాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కడియారం మోహన్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

ఆటో కార్మికులకు ప్రభుత్వ సహాయం రూ.12వేలు తక్షణమే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, ఉపాధ్యక్షులు వి హనుమంతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మహబూబ్ నగర్ మండలం దేవస్థానం దగ్గర ఉన్న ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సులు ఏర్పాటు చేయడం తో ఆటో కార్మికులు ఉపాధి లేకుండ పోతున్నారన్నారు. వారి వేదనను ప్రభుత్వం గమనించి 12 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎవ్వరికి ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే 12 వేల రూపాయలు కావాలి డిమాండ్ చేశారు .అనంతరం మన్నెంకొండ ఆటో స్టాండ్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చిన్న వెంకట్రాములు ప్రధాన కార్యదర్శిగా బాలయ్య గౌడ్ ఉపాధ్యక్షులు కే సాయిలు, రాజకృష్ణ, ఈరియా నాయక్, సహాయ కార్యదర్శులు రవి నాయక్, కోస్గి శ్రీను, దసరా నాయక్, కోశాధికారిగా బి వెంకట్ రాములు, ప్రచార కార్యదర్శిగా ఎమ్ బాలకృష్ణ. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, లక్ష్మణ్, విచారి, చిన్న శ్రీను, పవన్ కళ్యాణ్తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల ఆకలి తీరుస్తున్న జేకే ట్రస్ట్ చైర్మన్

నవతెలంగాణ- నవాబ్ పేట

జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుంచి తండాల నుంచి దాదాపు 70 గ్రాముల నుండి వచ్చే ప్రజల కొరకు జేకేట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.దీంతోపాటు ఆదివారం ఉదయం 7 గంటలకు పత్తేపూర్ మైసమ్మ దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు కూరగాయలు ఆహారముగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ నవాబుపేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి.టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ నవాబుపేట మండల కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ నవాబుపేట మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు,జంగమయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వెంకట్ ,రాజు, కిషన్ గూడా కృష్ణ ,మార్కెట్ డైరెక్టర్ శంకర్, బాలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు పుట్టోని పల్లి లోకేష్ కాంగ్రెస్ నాయకులు కొండాపూర్ మహమ్మద్,మహబూబ్ అలీ ట్రస్టు ప్రచార కార్యదర్శిలు రఘు, జోగు చందు, ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం పాల్గొన్నారు.

ఉచితంగా ఆర్గానిక్ పిచుకరి మందుల పంపిణి

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా ఆర్గానిక్ పిచుకరి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీఐసీఐ ఫౌండేషన్ కో.ఆర్డినేటర్ ప్రకాష్ మాట్లాడుతూ రైతులకు పంపాడ్స్ 33మంది రైతులకు తవ్వించడం జరిగిందన్నారు. అంతే కాక పశువులకు దాన ఇవ్వడం జరిగిందన్నారు. ఒంటరి మహిళలకు వికలాంగులకు నాటు కోళ్ల పంపిణి చేస్తా మన్నారు. రానున్న రోజుల్లో గ్రామం లో హేమసముద్రం చెరువు కట్ట చెట్ల పొదలను తీసివేయడానికి అవసరం అయినా ప్రణాళికలు ఫౌండేషన్ ద్వారా చేస్తామన్నారు. ఇబ్రహీంబాద్ గ్రామం లో చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టమన్నారు. దీనివల్ల చుట్టూ పక్కల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టయ్య బెస్త యాదయ్య శ్రీనివాసులు, వల్లూరి అంజిలయ్య, యాదయ్య రైతులు పాల్గొన్నారు.

సీఎం కప్‌తోనే పల్లె క్రీడాకారులకు ప్రోత్సాహం..?

- పల్లె ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడానికి సీఎం కప్
- పల్లె ప్రతిభను అందపాతలనికి తొక్కేస్తున్న రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ..
- వివాదాలతో క్రాస్ కంట్రీ ఎంపికలు

తెలంగాణ రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా మారుమూల గ్రామాలలోని యువ క్రీడాకారులను గుర్తించి, వారిలోని ప్రతిభను వెలికితీయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నారు.అందులో భాగంగానే సీఎం కప్ పోటీలు, ప్రపంచలోనే అత్యంత అభివృద్ధి చెందిన క్రీడా యూనివర్సిటీలకు సందర్శించి తెలంగాణ రాష్ట్రంలో నూతన క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుంటే తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి ప్రతిభ ఉన్న క్రీడాకారులను అసోసియేషన్ ఏఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా ,అతను ఇచ్చిన సర్క్యులర్లకు విరుద్ధంగా ఎంపికలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఫైల్ ఫోటో

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా తన కెరీర్‌ను ప్రారంభించిన నేపథ్యంలో, క్రీడల ప్రాధాన్యాన్ని వ్యక్తిగతంగా అనుభవించి, అదే దృక్పథంతో మారుమూల ప్రాంతాల క్రీడాకారుల ప్రోత్సాహానికి అంకితభావంతో పనిచేస్తున్నారు. జాతీయ స్థాయి ప్రతిభ కలిగిన క్రీడాకారులను అందించేందుకు ప్రభుత్వ చర్యలు అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

వివాదాస్పదంగా మారిన తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ ఎంపికలు

ఇప్పటికీ జరుగుతున్న ప్రయత్నాలు ఒకవైపు ఉంటే, మరోవైపు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి చర్యలు విమర్శలకు గురవుతున్నాయి. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి లో నిర్వహించిన 10వ తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ వివాదాస్పదమైంది. జాతీయస్థాయి పోటీల కోసం 32 మంది క్రీడాకారులు ఎంపిక చేయాల్సిన చోటలి దక్షిణ తెలంగాణ జిల్లాల క్రీడాకారులను పక్కనపెట్టి, కేవలం 24 మందినే ఎంపిక చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఎంపికలో పక్షపాత ధోరణిని పాటించారని క్రీడాకారులు వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు.తనకు కనుసైగల్లో ఉండే కొచ్చేస్, కార్యదర్శులకు చెందిన క్రీడాకారులు 5,6 స్థానాలు వచ్చినపుడు జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తన పక్షపాత ధోరణి మార్చుకోవాలని క్రీడాకారులు వారి తల్లిద ంద్రులు డిమాండ్ చేస్తున్నారు

ప్రభుత్వం జోక్యం కావాలి

ఈ వివాదంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ స్పందించి చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. మేం న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాల్సి వస్తుంది అని తల్లిదండ్రులు హెచ్చరించారు.

ప్రతిభకు అడ్డంకులు తొలగించాలని డిమాండ్

తెలంగాణ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల క్రీడాకారులను వెలికితీసే ఉద్దేశంతో ముందుకు వస్తుంటే, కొన్ని వ్యక్తిగత స్వార్థపూరిత చర్యలు యువ ప్రతిభకు అడ్డంకిగా మారుతున్నాయి. ఈ సమస్యపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు. తెలంగాణను దేశంలోనే అథ్లెటిక్స్‌లో అగ్రగామిగా నిలపాలన్న ప్రభుత్వ దృక్పథానికి సంఘటనలు చెడ్డ పేరు తీసుకురావడం ఆందోళన కలిగించే విషయం. పక్షపాత ధోరణులను నివారించి, ప్రతిభకు సరైన గుర్తింపు లభించేలా ప్రభు త్వం మరింత కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

ప్రశ్నిస్తే మరింత వివక్ష

క్రీడాకారులను,వారి తల్లిదండ్రులు,ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైన కక్షసాధింపు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరింత పక్షపాత ధోరణి చూపిస్తున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపికలో న్యాయం చేయకపోతే, ఈ తత్వం యువ క్రీడాకారుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రైతు భరోసాను రూ 15 వేలను రైతుల ఖాతాల్లో జమ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

రైతు భరోసాను రూ 15 వేలు వానాకాలం పంట తో కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు. ఆదివారం నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షతన సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ రాష్ట్ర క్యాబినెట్ రూ 12 వేలు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని ఆయన అన్నారు.రైతాంగ ఆత్మ హత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడం అని స్వామినాథన్ కమిషన్ గుర్తించింది. రైతన్న ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు భరోసాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసాకు ఎకరాకు రూ 7,500 ఇవ్వలేదు. ఇస్తారో లేదో స్పష్టత లేదన్నారు. అయితే రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలుని కాదని రూ.12వేలు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునర్ ఆలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15వేలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కిల్లె గోపాల్, పద్మ, జిల్లా కమిటీ సభ్యులు, దీప్లా నాయక్, చంద్రకాంత్,.లక్ష్మయ్య, జూలపల్లి నర్సింలు, ప్రశాంతు, జగన్, వేణు, కడియాల మోహన్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ మనందరిది : ఎమ్మెల్యే యెన్నం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ మనందరిదని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడమే మా అజెండా అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం శ్రమదానం కార్యక్రమం లో భాగంగా పట్టణం లోని ఎంవీఎస్ జూనియర్ కళాశాలలో జరిగిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు అభివృద్ధి పనులకు అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ కళాశాల తరగతి గదులను ఆయన పరిశీలించారు, తరగతి గదుల పై భాగంలో పాడైన రేకులను వెంటనే తొలగించి, నూతన రేకులను అమర్చాలని , అవస రమైన తరగతి గదులకు స్లాబ్ వేయించాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. మైదానంలో తిరిగి అక్కడ ఉన్న పనికిరాని చెట్లను వెంటనే తొలగిం చాలని, కళాశాల ఆవరణలో ప్రశాంత వాతావరణం నెలకొల్పి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రెండు పార్కులను, వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం ఎస్టిమేషన్స్ తయారు చేయాలన్నారు.అలాగే విద్యార్థుల మీటింగ్ కోసం ఏర్పాటు చేసిన వేదిక దగ్గర షెడ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఆదివారం శ్రమదానం అనే కార్యక్రమాన్ని చేపట్టి మన పట్టణం లో మన చుట్టూ ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో, హాస్టల్స్ లో మా నాయ కులు , కార్య కర్తలు అభిమానులతో కలిసి శ్రమదానం చేస్తున్నా మన్నారు. మా దృష్టికి వచ్చే ఏ సమస్య అయినా సరే కొన్నింటిని అక్కడికి అక్కడే పరిష్కారం చేస్తున్నామని, కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రణాళికలు అందిస్తున్నామన్నారు. అధికారులు చాలా మంచిగా తమ పరిధి లో పని చేస్తున్నారన్నారు. అందరూ కలిసి మహబూబ్‌నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న తపన ఒక్కటే ప్రధానం అన్నారు.అధికారులు ఎవరైనా తప్పులు చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని, ప్రజాధనం లూటి చేస్తే సహించేది లేదని హెచ్చరి ంచారు. ఇడబ్ల్యూఐ డిసి నిధులు తో అధు నాతన తరగతి గదులను నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చైర్మన్ సాయి బాబా, నాయకులు అజ్మత్ అలి, ఫయాజ్, జేసీఆర్, ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్‌నాయకులు ఇమ్రాన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెరిగిన ఎరువుల ధరలు

- కూలి రేట్లు పెరిగాయి
- వ్యవసాయంపై విసుకు చెందుతున్న రైతన్నలు
- పెట్టుబడి కూడా మిగలటం లేదు



వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలు



నవతెలంగాణ- బాలానగర్

రబీ సీజన్లో రైతులు సాగు చేస్తున్న పంటలు కష్టాధారకంగా పెరిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎరువుల ధరలు పెరిగాయి ట్రాక్టర్ కిరాయిలు పెరిగాయి కూలి రేట్లు పెరగడంతో వ్యవసాయం చేయటం కష్టతరమవుతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఒక్కడిఏపీ బస్తా 1400. ఒక గంటకు ట్రాక్టర్ కిరాయి 1400 రూపాయలు. ఒక ఎకరాకు 6,500 నాటు వేయటానికి.. ఒక మగ మనిషి కూలి 800 రూపాయలు.రబీ సీజన్లో సమయం తక్కువ డబ్బులు ఎక్కువ ఏడు గంటలకు తెల్లవారుతుంది ఐదున్నర గంటలకు పొద్దున ముగిస్తుంది అతి కష్టంతో రైతన్నలు వరి సాగు చేస్తున్నారు. ఎక్కువమంది కూలి రైతులు పరిశ్రమలకు అడ్డా మీది కూలి కోసం పరుగులు తీస్తున్నారు.

కొనసాగుతున్నా దళితులపైన దాడులు

- ఘనంగా సావిత్రిబాయి జయంతి సభ



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

దళితుల పైన దాడులు హత్యలు కొనసాగుతున్నాయని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఐద్వా, టిపిఎస్ కె,కేవీపీఎస్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలె 193వ జయంత్సోవ సభ ఆదివారం టీపీఎస్ కె జిల్లా కార్యదర్శి వి. కురుమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లను చంపే సంస్కృతి రోజురోజుకి ఎక్కువైందన్నారు..ప్రస్తుతం తీస్తున్న సినిమాలలో మహిళల పైన హింస అత్యాచారం కొనసాగుతుందన్నారు.కులాలు,ఉపకులాలు ద్వారా భూస్వామ్య సంస్కృతి పెచ్చరిల్లుతుందన్నారు. ప్రతి నిమిషానికి మహిళల పైన అత్యాచారం హత్యలు జరుగుతున్నాయన్నారు.దళితుల పైన దాడులు హత్యలు కొనసాగు తున్నా యన్నారు.ఈ సంస్కృతిలో మార్పు రావడానికి అభ్యుదయ కవులు, కళాకారులు రచయితలు, అభ్యుదయ సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వి.పద్మ,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ .వెంకటేశ్వర్లు గజిటెడ్ హెడ్మాస్టర్ బాసిత్, రిటైర్డ్ టీచర్ రజాక్, పి. కురుమయ్య,ఎన్. బాలచంద్రుడు, రామ్ కుమార్, వీరాంజనేయులు, సుజాత రాములు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి మాత అవతారంలో పర్వతాపూర్ మైసమ్మ తల్లి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ నవాబ్‌పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహెూత్సవాల సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడవ రోజు అమ్మవారిని చాముండేశ్వరి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం అర్చన చేశారు. కార్యక్రమంలో మండల బీఆరెస్ పార్టీ నాయకులు మాడెమోని నర్సింహులు రవిందర్ రెడ్డి సంతోష్ రెడ్డి మెండె లక్ష్మయ్య, యాదయ్యయాదవ్, గోపాల్ గౌడ్ ,కృష్ణ గౌడ్, సంజీవరెడ్డి, ప్రతాప్ శ్రీనివాస్ యాదవ్ ,కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పూజారులు భార్గవ్ శర్మ, శ్రీకాంత్ శర్మ ,మాజీ చైర్మన్ కృష్ణయ్య నారాయణ రెడ్డి ,నరెందర్ మైనోద్దీన్ గోపాల్ ,యాదవ్ నర్సింహులు, మాదవులు బక్క బాలయ్య ,మల్లేష్ ,శ్రీనివాస్ చారి, గణేష్ చారి ,రాజు మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | జనవరి 06. 2025 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన కేశపాగ రవి గుండె సంబంధించిన వ్యాధితో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి గ్రామానికి చెందిన సంఘ సేవకులు వావిలాల మదనమోహన్రావు తీసుకువెళ్లి 1,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించి రవి తండ్రి కురుమయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుస రామన్ గౌడ్ ,తిరుపతయ్య యాదవ్, రాంబాబు నాయుడు,రాజగోపాల్, చిన్నరాంబాబు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన కంచె లక్ష్మి ఆదివారం నాడు మరణించిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, శ్యామ్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం తెలుపగా ఆయన ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల. విజయ చందర్ ద్వారా ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ లు అందజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి హామీ ఇచ్చారు వీరి వెంట టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ తదితరులు ఉన్నారు

వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా బత్తుల సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా కాశిరెడ్డి రవి కుమార్ రెడ్డి, ప్రచారకర్తగా గంధం బాలచందర్ తోపాటు మిగతా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ వార్డ్ మెంబర్స్బాలగౌడ్,ఒమేష్, గోపీనాథ్, జెవెల్లర్స్ గోపీనాథ్, రాము పాల్గొన్నారు.

వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకులు..



నవతెలంగాణ పెబ్బేర్

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉమర్ కూతురి వివాహానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. నూతన వరదలను మండల కాంగ్రెస్ బీరం రాజశేఖర్ రెడ్డి, జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పూరి విజయకూర్ రెడ్డిలు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మేఘనాథన్ గౌడ్, జగతి రెడ్డి, చిన్న కురుమన్న యాదవ్, ఆంజనేయులు యాదవ్, మహేష్, మొగులయ్య పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులందజేత



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంగళరావు కాలనీలో ముగ్గుల పోటీలను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి ,శిరీష ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరై ఆయన ముగ్గులను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ. ఈ ప్రజా ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత మహిళలకు ఇస్తుందని అందులో భాగంగానే ఫ్రీ బస్సు ,ఇందిరా క్యాంటీన్లను కూడా మహిళలకు కేటాయించిందని ఆయన గుర్తుకు చేశారు. మహిళలను కోటీశ్వరులుగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని ఆయన అన్నారు .ముగ్గుల పోటీలు 45 మంది మహిళలు పాల్గొనగా అందులో ముగ్గురి విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు మొదటి విజేత కవిత అమ్మపల్లె ఆమెను శాలువాతో సన్మానించి ఆరువేల రూపాయల ప్రైజ్ మనీని అందజేశారు. అదేవిధంగా మిగతా విజేతలకు శాలువాతో సన్మానించి ప్రైజ్ మనీని అందజేశారు. అనంతరం ముగ్గుల పోటీల నిర్వహించిన వారిని ఘనంగా సన్మానించారు.

గుడి గంటల దొంగతనంలో కేసు నమోదు. ఎస్సై.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గత శుక్రవారం గంటల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు. పూజారి రవి ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఉదయం గుడి తాళాలు వేసుకొని వెళ్లి సాయంత్రం తిరిగి పూజలు నిమిత్తం రాగా రాగా తాళం పగలగొట్టుకొని గొలుసు పగలగొట్టుకుని ఉండటం చూసి, పరిశీలించగా రెండు దేవుని గంటలు కనిపించడం లేదని , ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు గంటలు ఎత్తుకెళ్లినట్టు , ఇటి విషయంపై పరిశీలన చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

ఆరేపల్లి గ్రామ వాసవి సేవా పురస్కారం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తెలుగు రాఘవేంద్ర ఆదివారం రోజున, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్,,హైదరాబాదులో, ప్రముఖుల చేతుల మీదుగా పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారాన్ని అందు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం శివ ముది రాజ్, డా. హేమలత, రాములు, జనార్ధన్, పాండు తదితరులు పాల్గొన్నారు.పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడని తెలిపారు. తెలంగాణ రాబిన్ హుడ్,ప్రజా వీరుడు,బహుజన గొంతుక పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారంకు నన్ను ఎంపికచేసిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలుగు రాఘవేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు రాఘవేంద్రకు పలువురు గ్రామ, మండల నాయకులు,పెద్దలు,స్నేహితులు అభినందనలు తెలిపారు.

సాగునీరుపై రైతన్న అయోమయం

- చిన్న మారు ఎత్తిపోతల పథకం సాగునీరు విడుదలపై అయోమయం
- పంటలు ఎండిపోయే ప్రమాదం
- పంట నష్టం వాటిల్లే అవకాశం ఆందోళనలో రైతాంగం





మండలం చిన్నమారు ఎత్తిపోతల పథకం ఆ ఒక్కటే కింద పెద్ద మారు, చినమారు, వెల్టూరు, కొప్పునూరు పలు గ్రామాలలో మినుములు, మిర్చి, పొగాకు ఇతర పంటలు సుమారు 6000 ఎకరాలు పంటలు సాగు చేయడం జరిగింది. పంటలు చేతికి రావాలంటే ఇంకా నెలరోజుల పైగా సాగు నీరు అందాల్సి ఉంటుంది ఇటీవల ఐదు ఆరు రోజుల నుంచి చిన్నమారు ఎత్తిపోతల పథకం స్టేజ్ 2 పంప్ హౌస్ దగ్గర గేటు వాల్ లీకేజీ కావడంతో రైతులకు సాగునీరు సరఫరా నిలిచిపోవడం జరుగుతుందని రైతులు తెలిపారు.

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబావి మండలంలోని పెద్దమారు గ్రామం దగ్గర కృష్ణానది ఒడ్డున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 31 ,12 , 1995 సంవత్సరం లో పదివేల ఎకరాలకు చిన్న మారు ఎత్తిపోతల పథకాన్ని అప్పట్లో ప్రారంభం చేశారు కొన్ని సంవత్సరాలు రైతులకు సాగునీరు అందించడం జరిగింది కాలక్రమేనా పంప్ హౌస్ దగ్గర మోటర్లు చెడిపోయి శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చినమారు ఎత్తిపోతల పథకానికి పునరుద్ధరణ కోసం అప్పటి ఉమ్మడి జిల్లా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సింగిరెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 5-3-2019 సంవత్సరంలో 6,4 7 లక్షల నిధులు మంజూరు చేసి మరమ్మత్తు లు చేపట్టడం జరిగింది. అప్పటినుంచి రైతులకు సాగునీరు సరఫరా చేశారు. మండలం చిన్నమారు ఎత్తిపోతల పథకం ఆ ఒక్కటే కింద పెద్ద మారు, చినమారు, వెల్టూరు, కొప్పునూరు పలు గ్రామాలలో మినుములు, మిర్చి, పొగాకు ఇతర పంటలు సుమారు 6000 ఎకరాలు పంటలు సాగు చేయడం జరిగింది. పంటలు చేతికి రావాలంటే ఇంకా నెలరోజుల పైగా సాగు నీరు అందాల్సి ఉంటుంది ఇటీవల ఐదు ఆరు రోజుల నుంచి చిన్నమారు ఎత్తిపోతల పథకం స్టేజ్ 2 పంప్ హౌస్ దగ్గర గేటు వాల్ లీకేజీ కావడంతో రైతులకు సాగునీరు సరఫరా నిలిచిపోవడం జరిగింది. పంప్ హౌస్ దగ్గర మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిశీలించి అక్కడి పరిస్థితులను రైతులకు జూరాల సాగునీరు అందించాలని, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలో కాలువలను రైతులు సాగుచేసిన పంట పొలాలను పరిశీలించి జూరాల అధికారులతో చర్చించి సాగునీరు విడుదల చేయాలని ఆదేశించడం జరిగింది. గోపాల్ దిన్నె రిజర్వాయర్ నుండి చిన్నంబావి మండలానికి సాగునీరు వదిలిన చివరి ఆయకట్టు గ్రామాలు చినమారు వెల్టూరు పలు గ్రామాల రైతులకు సాగునీరు రాకపోవడంతో పంటలు ఎండిపోవడం జరుగుతుంది. చిన్న మారు పంప్ హౌస్ స్టేజ్ 2 దగ్గర గేట్ వాల్ మరమ్మత్తులు తక్షణమే చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు ఆదేశించారు. అయినా పనులు చేపట్టడానికి వీలు లేకుండా గేటు వాల్ దగ్గర వాటర్ నిరంతరం రావడంతో మోటార్ ద్వారా నీరును బయటికి తీసివేసే ప్రయత్నం అధికారులు చేపడుతున్న నీరు తగ్గడం లేదు. దీంతో లీకేజ్ అయిన దగ్గర వెల్డింగ్ పనులు చేపట్టాలంటే నీరు నిల్వ లేకుండా ఉంటేనే పనులు చేపట్టడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. టన్నల్ పైపులు ఐదు ఫీట్ల ఉండడం పైపుల్లో ఉన్న నీరు తగ్గాలంటే రోజులు పట్టే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఐదారు రోజుల్లోనే నీరంతా బయటికి తీశామని తీశామని అధికారు చెబుతున్నారు. దీంతో రైతుల వేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోయే పరిస్థితి నెలకొంటుందని పంట నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎకరాకు 30000 కౌలుకు తీసుకొని వేల రూపాయలు పెట్టిన ఖర్చులు, పెట్టుబడి సైతం అందుతుందా లేదని ఆందోళన చెందుతున్నారు. మినుము పంటలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చిన్నమారు ఎత్తిపోతల పథకం గేట్వాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపడితే తప్ప పంటలు చేతికిందని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





సాగునీరు అందడం లేదు: మేకల శ్రీను



చిన్నమారు ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద రెండు ఎకరాల మిరుప పంట సాగు చేయడం జరిగిందని సాగునీరు అందడం లేదన్నారు. జూరాల సాగు నీరు వచ్చిన చివరికి రావడం లేదు.

గేట్ వాల్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది

పంప్ హౌస్ దగ్గర గేటు వాల్ లీకేజీ కావడం వల్ల రైతులకు సాగునీరు అందించలేకపోతున్నాం. లీకేజీ ఆయనచోట ఫైవ్ హెచ్ పి మోటార్ ద్వారా నీరును బయటికి తీస్తున్న అయినా, ఫైవ్ ఏ సి మోటార్ కొడుతున్న వాటర్ కంటే ఇంకా అదనంగా నీరు రావడం జరుగుతుంది. లీకేజైనాచోట బోరు మోటర్ ద్వారా నీరు బయటికి తీసే ప్రయత్నం చేపడుతున్నట్లు తెలిపారు.

జూరాల వర్క్ ఏ ఈసా హే

పంట ఎండిపోతుంది



గ్రామ సమీపంలో 5 ఎకరాలలో ఎకరాకు 40 వేలు కౌలు తీసుకొని మినుము పంట సాగు చేశాం. దీంతో పక్క పొలం లో బోరు ఉన్న రైతులు నుంచి 2000 రూపాయలు ఎకరాకి ఇచ్చి నీళ్లు కొనుగోలు చేసి పంట ఎండిపోకుండా నీటి తడులు ఇస్తున్నాం.

రైతు రంగస్వామి, పెద్ద మారు గ్రామం.

గేట్ వాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.



చిన్నమారు ఎత్తిపోతల పథకం స్టేజి 2 దగ్గర గేట్ వాల్ లీకేజీ కావడం సాగునీటి సరఫరా నిలిచిపోయి రైతులకు తాగునీరు అందడం లేదని సంబంధిత శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పంటలు ఎండి పోకుండా రైతులకు సాగునీరు అందించాలి.

రాజేందర్ గౌడ్ ,రైతు సంఘం మండల కార్యదర్శి .

గ్రామా సమస్యల సాధన కోసం ఉద్యమించండి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెల్ల రాళ్లపల్లిలో రిలే నిరాహార దీక్ష
- సీపీఐ(ఎం) మనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి బాల్య నాయక్

నవతెలంగాణ- పానగల్

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమ్ములు చేయాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో జనవరి5,6, తేదీలు స్థానిక సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్ష ను ఆదివారం పార్టీ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్న ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని వారి విమర్శించారు. రైతులు, కూలీలు కార్మికులు నిరుద్యోగులు సామాజిక వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ప్రధానంగా గ్రామాలు ఎదుర్కొంటున్న



సమస్యలు పింఛన్, రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఇల్లు, రెండు లక్షల రుణమాఫీ, ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి సంవత్సరానికి 200 రోజు పని కల్పించి రోజువారి కూలి 600 ఇవ్వాలని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణం చెల్లించాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పానగల్ మండల్ కమిటీ సభ్యులు జములయ్య మండల కృష్ణయ్య ,సీపీఐ(ఎం) గ్రామ నాయకులు సాయిలు, భీమయ్య ,భగవంతు, నాగయ్య ,కుంట రాములు, ఐద్వా మహిళా సంఘం గ్రామ కార్యదర్శి వాణి ,లక్ష్మీ దేవమ్మ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 26 నుంచి రైతుల ఖాతాలో రైతు భరోసా

నవతెలంగాణ -వనపర్తి రూరల్



జనవరి 26వ తేదీ నాటికి 75రిపబ్లిక్ డె ఉత్సవాలను పురస్కరించుకొని ఆ రోజు నుండే రైతుల ఖాతాలు 12 వేల రూపాయల రైతు భరోసా జమ చేయడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ది చేకూరు వస్తున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కేవలం రైతు భరోసా పదివేల రూపాయలను ఇచ్చిందని. గత ప్రభుత్వం మాదిరిగా విచ్చలవిడిగా ఎవరికి పడితే వారికి రాళ్లకు, రప్పలకు ,రియల్ ఎస్టేట్ ,లకు కాకుండా నిజంగా ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారు. వారికే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని రియల్ ఎస్టేట్ వెంచర్లకు ,రాళ్లకు, రప్పలకు ,నిలిపివేయడం జరుగుతుందన్నారు. నిజమైన రైతన్నలకు న్యాయం చేసేందుకు కార్యచరణ రూపొందించిందని ఈనెల 20వ తేదీ లోపు అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని ఆయన అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు అవార్డుల ప్రధానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఐఐటి టాలెంట్ టెస్టులు డిసెంబర్ 22న గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించినటువంటి ఈ టెస్టులో ప్రతిభ కనబరిచిన 22 మంది విద్యార్థులకు ఆదివారం నాడు ఎంఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ నందు అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లల చిన్నారెడ్డి బహుమతుల ప్రజా ఉత్సవం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై దృష్టి పెట్టిందని ఇందుకు నిదర్శనం ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు అండగా నిలబడిందని, విద్య అభివృద్ధి కొరకు ఐఏఎస్ అధికారి అ కు ను రి మురళి ని విద్యా కమిషనర్ గా నియమించి, విద్యలో అనేక కొత్త అంశాలను చేరుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆలుకూరి మురళి హైదరాబాద్లో ఒక మీటింగ్లో ఆయన మాట్లాడుతూ దేశంలో విద్య అభివృద్ధి చెందాలంటే దేశ జీడీపీలో 12% విద్యపై ఖర్చుపెడితే ఉన్నతమైన విద్యను ప్రతి ఒక్కరికి అందించే వచ్చిందని ఆయన అన్నారని ఆ



దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేసే విధంగా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.అనంతరం బహుమతులు గెలుపొందిన విద్యార్థులను శాలువాతో సన్మానించారు మొదటి బహుమతి గౌతమ్ రెండవ బహుమతి చందన తదితరులను సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మత్స్యశాఖ సెల్ అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట కృష్ణారెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సమ్మద్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, కౌన్సిలర్ పరశు రాములు తదితరులు ఉన్నారు.

ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో, ఐద్వా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, వర్క్ షాపు సభ్య త్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి ,వర్క్ షాప్ లో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళ సాధికారత సాధించాలని సమాన మైన టువంటి హక్కులను పొందాలని, మహిళా సమస్యల పరిష్కరించడానికి సమాజంలో మహిళల పాత్రను బలోపేతం చేయాలని అందరం సమస్యగా కలిసి చర్చించుకుని సంఘటితంగా పోరాటానికి సిద్ధం కావాలని వారన్నారు జిల్లా అధ్యక్షురా లు సాయి లీల మాట్లాడుతూ



సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర చాలా గొప్పదని ఆమె చేసిన త్యాగాలు మర్చిపోలేని ఆమె మహిళా సాధికారతకు కృషి చేశారని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఉమా, రేణుక, రాణి, పావని ,సుశీల, శోభ ,రంజని, కాలనీవాసులు విద్యార్థులు పాల్గొన్నారు.



14న మదర్స వార్షికోత్సవం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూర్ పట్టణంలోని మదర్స ఇమాదుల్ ఉలుమ్ అరబ్బీ పాఠశాల 24వ వార్షికోత్సవం ఈ నెల 14న మంగలవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ ఆఫీస్ జియావూర్ రహమాన్, హెడ్మాస్టర్ ఆఫీస్ రఫీయొద్దీన్ తెలిపారు.శనివారం పాఠశాలలో వార్షికోత్సవ వానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. పాఠశాలలో దివ్య ఖురాన్ పఠనం పూర్తి చేసిన విద్యార్థులకు సన్మానం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త దివ్య సూక్తులను తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల అరబిక్ స్కూల్స్ అధ్యక్షులు మౌలానా జమాలుర్ రెహమాన్ తో పాటు ప్రముఖ మౌలానాలు, ప్రసంగీకులు దైవ సందేశం ఇస్తారని తెలిపారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహమతుల్లా, మౌలానాలు ముక్తార్, ఖాజా, మాలిక్, సల్మాన్, పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరామ్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ వీపనగండ్ల.

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వెంకట్రాంరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పదవి విరమణ సన్మాన సభ వనపర్తి పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, బాల గౌడ్, గ్రామస్తులు కోట్ల రాజిరెడ్డి పలువురు పదవి విరమణ పొందుతున్న వెంకటరామిరెడ్డి దంపతులను ఘనంగా పూలమాల శాలువాతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు



నేడు వీపనగండ్ల రైతు వేదికలో అవగాహన సదస్సు

నవతెలంగాణ వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన పథకం అమలు 2015 పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని ప్రజలు రైతులు పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఆప్కారి సిబ్బంది దాడులు

-ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండలం పరిధిలోని బాల కిష్ట పురం తండాలో శనివారం ఆత్మకూరు ఎక్సైజ్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఒక వ్యక్తితో రెండు వందల లీటర్ల లిక్కర్ లభ్యమైనట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇటి పట్టు బడిన వ్యక్తిని ,ఆత్మకూరు మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషా గారి దగ్గర బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మైసమ్మను దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో వేసిన మైసమ్మ దేవత ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దర్శించుకొని మొక్కులు తీసుకున్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, ఆలయ ఈవో రామశర్మ వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మెఘా రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యండీ.సలీమ్, దేవాలయ అధికారులు కలసి నూతన సంవత్సరం శుభకాంక్షలు తెలిపారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేందర్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 10వ తరగతుల ప్రవేశాల కొరకై దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యా ర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రమాదవశాత్తు ఫాంఫండ్‌లో పడి రైతు మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలో ఫాంపండ్‌లోని బోరు మోటరు ఫుట్బాల్‌కు అడ్డుగా ఉన్న చెత్త చెదారాన్ని తొలగించేందుకు నీటిలోకి దిగిన గుంటి బంగారయ్య(45) అనే రైతు ప్రమాదవశాత్తు నీటిలో జారీపడి ఊపిరి ఆడక మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ కె.శ్రీనివాస్ ఆదివారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని నంది వడ్డెమాన్ గ్రామానికి చెందిన రైతు బంగారయ్య వ్యవసాయ పొలంలో తొవ్విన ఫాంఫండ్‌లో మోటరు ద్వారా సాగు చేసిన పంటకు నీరు పారిస్తున్నాడు. రోజులాగే శనివారం సాయంత్రం మోటరు ఆన్ చేసి నీరు పారించేందుకు యత్నించగా నీటి అడుగున ఉన్న ఫుట్బాల్‌కు చెత్త చెదారం అడ్డు వచ్చి నీళ్ళు రాలేదు. దీంతో తాడు సాయంతో నీటిలోకి దిగి చెత్త తీస్తుండగా తాడు తెగిపోయి నీటిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో పాటు చుట్టు పక్కల ఎవ్వరు లేకపోవడంతో ఊపిరి ఆడక నీటిలో మునిగి మృతి చెందాడు. రాత్రి ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య జయమ్మ ఆదివారం ఉదయం బంధువులతో కలిసి పరిశీలించగా నీటి గుంతలో మునిగి శవమై తేలాడు. ఈ ఘటనపై భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అఖిల భారత దళిత హక్కుల ఉద్యమ రెండో మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తాడూర్

అఖిల భారత దళిత హక్కుల ఉద్యమ రెండో మహాసభలను జయప్రదం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభలకు కొమ్ము భరత్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరగనున్న 5, 6, 7వ తేదీలలో మహాసభలకు మొదటి రోజు బహిరంగ సభకు తాడూరు మండల నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తి చేసుకున్న నేటికి అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందపరచిన హక్కులు దరిచేరడం లేదన్నారు. దళితులను తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్షత దోపిడీ, పీడనాలకు కింద నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం విద్య వైవిధ్యం వ్యాపారం అందడం లేదని అన్నారు. సమర శంఖం పూరించడానికి ఆయన పేర్కొన్నారు. డీహెచ్‌పీఎస్ నాయకులు కృష్ణయ్య, నాగరాజు, లక్ష్మయ్య ఆంజనేయులు, మాసన్న, బాలయ్య, రామచంద్రయ్య, బంగారయ్య, శివుడు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో.. మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు

నవతెలంగాణ-వెల్దండ

సంక్రాంతి పండగ, గణతంత్ర దినోత్సవ సందర్భంగా వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి రోజు గ్రామస్థాయి ముగ్గుల పోటీల, గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పాఠశాల స్థాయి విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కృష్ణారెడ్డి, క్రీడా కార్యదర్శి అమరనాథ్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీమ్ మెంబర్స్ జనవరి 10వ తేదీ వరకు నమోదు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వట్టెం వెంకన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బిజినపల్లి

మండలంలోని వట్టెం వెంకన్నస్వామి ఆలయంలో త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ధనుర్మాసం పురస్కరించుకొని స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన జీయర్ స్వామిని ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుభంతో స్వాగతం పలికారు. ధనుర్మాసంలో స్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే విశేష ఫలితం దక్కుతుందని భక్తులకు వివరించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి సభ్యుల సమావేశంలో పాల్గొని వికాస తరంగిణి ఆధ్వర్యంలో భవిష్యతులో చేపట్టబోయ్యే కార్యక్రమాలను, విధులను సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి, సభ్యులు గుబ్బ సత్యనారాయణ, తూం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించనున్న మంత్రి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 10గంటలకు ఎక్సైజ్ పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి హాజరై పరిశీలిస్తున్నట్టు స్థానిక తహసీల్దార్ జీ.కే.మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో కార్యకలాపాలను ఆయన పరిశీలించను న్నారు. ఈ కార్యక్రమానికి మండల కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానిక, మండల మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సమక్షంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం 11గంటలకు చేయనున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రమాన స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లాస్థాయిలో వివిధ హోదాలలో ఉన్న చైర్మన్‌లు హాజరవుతున్నారని తెలిపారు. ప్రమాన స్వీకార మహోత్సవానికి నాగర్‌కర్నూల్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండలం నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని

రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని, ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేసిన నిరసనను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం ముగిసి యాసంగి కాలం వచ్చిన ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా చెల్లించకుండా అనేక రకాల అడ్డంకులు కల్పిస్తూ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అసంపూర్తిగా ఉన్నాయని ఆయన అన్నారు. కేవలం మహిళలకు ఫ్రీ బస్సు కల్పించి గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన వానాకాలం యాసంగి కాలం రైతు భరోసా ఒక్కొక్క రైతుకు 30 వేల రూపాయల చొప్పున చెల్లించవలసి ఉండగా ఎకరాకు రూ.6వేలు చెల్లిస్తామని శనివారం క్యాబినెట్ సమావేశాల్లో చెప్పడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. అందులో భాగంగా రైతు భరోసాకు రైతులను దరఖాస్తు చేసుకోమనడం రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను నమ్మకం లేని వ్యక్తులుగా చూడడం సరైన నిర్ణయం కాదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కౌలు రైతులకు రూ.12వేలు ఇస్తామని ప్రకటించి ఎటువంటి నిబంధన నియమాలు చెప్పకపోవడం కేవలం ప్రకటనలు చేసి ప్రజలను పక్కదోవ పట్టించడమేనని ఆయన అన్నారు.

ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా చెల్లించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులను చేరదీసి ఆందోళనలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, దేశ్య నాయక్, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, నరసింహ, డి.ఈశ్వర్, పొదిల రామయ్య, మల్లేష్, శంకర్ నాయక్, శివ వర్మ, కొంపల్లి అశోక్, నాగరాజు, దశరథం, బాలస్వామి, తారా సింగ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలి కూతురు పెళ్లికి కానుకగా రూ.40 వేలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మూసాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు తమ తోటి స్నేహితురాలు జరీనా బేగం కూతురు పెళ్లికి రూ.40వేలు కానుకగా అందించడం ద్వారా తమ స్నేహాన్ని చాటుకున్నారు. మూడు దశాబ్దాల క్రితం పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితురాలు తన కూతురు పెళ్లి చేస్తుందన్న విషయం తెలుసుకున్న స్నేహితులు ఆర్థికంగా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో 40మంది స్నేహితులంతా కలిసి రూ.41,500 పోగు చేశారు. పోగు చేసిన డబ్బును ఆదివారం జడ్చర్ల పట్టణంలో స్నేహితురాలు జరీనా బేగం ఇంటికెళ్లి రూ.40 వేల నగదును పెళ్లి కూతురుకు అందజేశారు. కూతురు పెళ్లి చేస్తున్న నేపథ్యంలో కలిసి చదువుకున్న స్నేహితులు రూ.40వేల ఆర్థిక సహాయంగా పెళ్లి కానుకగా అందించడం ద్వారా జరీనా బేగం కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించారు. తన కూతురు పెళ్లికి రూ.40వేల నగదు కానుకగా ఇచ్చి ఆర్థికంగా తోడ్పాటు అందించిన తన బ్యాచ్ స్నేహితులకు జరీనా బేగం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ తమ స్నేహితుల్లో ఎవరికి బాధ కలిగిన ఆర్థికంగా తోడ్పాటు అందించడం ద్వారా సహాయం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. స్నేహితురాలి కూతురు పెళ్లికి ఆర్థికంగా తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమతో చదువుకున్న ఆడ, మగ స్నేహితులందరూ క్షేమంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం జడ్చర్ల కేంద్రంలో వివాహం జరగనుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తబసుమ్ సుల్తానా, దంతేశ్వర్, ముజాహిద్, మహమ్మద్ పాషా, వెంకటయ్య, రవీందర్ గౌడ్, రాజు, చంద్రమౌళి, యాదయ్య, నాగయ్య, చంటిబాబు, గట్టు ఆంజనేయులున్నారు.

స్వార్థం కోసం పూటకో పార్టీ మార్చే వాళ్లకు పుట్టగతులు ఉండవు

- పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసేవారిని విమర్శిస్తే బలైపోతారు
- మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గడ్డం మహేందర్



నవతెలంగాణ-ఊరుకొండ

తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆశయాలు పక్కనపెట్టి పూటకో పార్టీ మార్చే స్వార్థ రాజకీయ నాయకులు.. పార్టీ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ నాయకులను విమర్శించడం సిగ్గుచేటని.. తమ స్వార్థం కోసం ఇతరులను బలి చేస్తే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని.. పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులను విమర్శిస్తే బలైపోతారని ఊరుకొండ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గడ్డం మహేందర్, సీనియర్ నాయకులు ఇప్పపాడు వెంకట్ గౌడ్, తిరుపతిరెడ్డిలు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు అధికారులను తమ ఆర్థిక లావాదేవీల కోసం వాడుకొని ఊరుకొండ మండల ప్రజలను నరకయాతను గురి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ గవర్నమెంట్ అధికారం కోల్పోగానే తమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికారం ఉన్న పార్టీలో ఉండాలని కాంగ్రెస్‌లోకి వెళ్లడానికి గట్టిగా ప్రయత్నించినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ప్రజల సొమ్మును దోచుకున్న వారు మా పార్టీలోకి వద్దు చాలా ఏళ్లుగా కష్టపడుతున్న కార్యకర్తలని, నాయకులుగా తయారు చేసుకుంటామని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జాతీయ పార్టీ ముఖ్య నాయకుల వెంటపడి.. కాళ్లా వేళ్లాపడి జాతీయ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారని.. ఇలాంటి స్వార్థ రాజకీయ నాయకులు తమ పార్టీలోకి రావడం మండల ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. ఎందుకంటే గత కొంత కాలంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్న అభియోగంపై రాష్ట్ర నాయకులతో సహా జిల్లాల అధ్యక్షులు కూడా ధర్నాలో పాల్గొని ఊరుకొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. ఈ ధర్నాలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కూడా పాల్గొన్నారనీ గుర్తు చేశారు. పార్టీ ముఖ్య నాయకులను టీడీపీ అధికారుల ముందే రౌడీలతో హత్య ప్రయత్నం చేయించిన స్వార్థపు రాజకీయ నాయకులపై ఈ హత్య ప్రయత్నానికి సంబంధించి ఊరుకొండ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని.. గౌరవ కల్వకుర్తి కోర్టులో ఈ కేసుకు సంబంధించి.. క్రిమినల్ కేసు నడుస్తున్నదనీ.. ఈ విషయం పార్టీలోని రాష్ట్ర ముఖ్య నాయకులకు అందరికీ తెలిసనీ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో తాడం చిన్న, మాడుగుల రాజు, తిరుపతి రెడ్డి, రాజ్ నారాయణరెడ్డి, ఇప్పపాడు వెంకట్ గౌడ్, శ్రీనివాస రెడ్డి బంగారి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల అఖిల భారతీయ విశ్వకర్మ జాతీయ మహాసభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నరేంద్ర చారి హాజరై మండలం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి అధ్యక్షుడు ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా పి.చంద్రశేఖర్ చారి, అధ్యక్షుడిగా కోలాటం మహేష్ చారి, ఉపాధ్యక్షులుగా ఎల్లోజు ప్రసాద్ చారి, కార్యదర్శిగా పస్పునూరి రాజుచారి, ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్, నరసింహచారి, సహాయ కార్యదర్శి పుట్టపాగ రంగాచారి, సమన్వయకర్తగా గన్నోజు బ్రహ్మయ్య చారి, కోశాధికారిగా గన్నోజు మహేష్ చారి, ముఖ్య సలహాదారుగా రఘుప్రోలు జనార్ధన్ చారి, సలహాదారుగా రామచంద్రయ్య చారిని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన విశ్వబ్రాహ్మణులు ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆత్మ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని వృత్తులు కనుమరుగైపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది విశ్వబ్రాహ్మణులు కుటుంబాలు గడవక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను అన్నిరకాలుగా ఆదుకోవాలని వృత్తినైపుణ్య శిక్షణలు ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణులు ఐక్యమత్యంతో ఉండి ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలలో ముందుండాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన పెద్దకొత్తపల్లి విశ్వబ్రాహ్మణ కమిటీకి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఏసీపీ కావడమే నా లక్ష్యం..

- మాడుగుల శ్రావణి
- పట్టుదల నన్ను ఈ స్థాయిలో నిలిపింది
- కష్టాల కడలి దాటి ఎస్ఎస్‌బీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించా
- ఖాకి బట్టలే నా లక్ష్యంగా సశాస్త సీమా బల్ ఉద్యోగం





నవతెలంగాణ-ఊరుకొండ

పుట్టి పెరిగింది మారుమూల గ్రామమైన.. తన మనసులో ధృఢమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని.. ఏసీపీ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో పట్టు వదలని విక్రమార్కుడిలా చిన్ననాటి నుండే తన మనసులో చెరగని ముద్ర వేసుకొని ఎస్ఎస్‌బీ అంటే భారతదేశంలోని కేంద్ర సాయుధ పోలీస్ దళమైన సశాస్త్ర సీమా బల్, ఎస్ఎస్‌సీ జీడీ అంటే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించింది. ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల అన్నమ్మ, జంగయ్య దంపతుల కూతురు మాడుగుల శ్రావణి. ఖాకీ దుస్తులు ధరించే ప్రభుత్వ ఉద్యోగమే సాధించాలని మొక్కవోని దీక్ష పట్టుదలను దృష్టిలో పెట్టుకొని.. డిగ్రీ చదువుతూనే ఎన్‌సీసీ తీసుకొని ప్రతినిత్యం క్రీడా మైదానంలో అలుపెరుగని పోరాటం చేసి.. ఎస్సై ఉద్యోగాన్ని వయసు తక్కువగా ఉండడంతో చేజార్చుకున్నట్లు తెలిపింది. అయినా కొంతమంది ఉద్యోగం ఎందుకు రాలేదని సూటిగా ప్రశ్నలు వేస్తుంటే సమాధానం చెప్పలేక తనలోతాను కన్నీళ్లను దిగమింగు కుంటూ.. చిన్ననాడే తాను ఎంచుకున్న ఏసీపీ ఉద్యోగమనే లక్ష్యాన్ని తప్పకుండా చేరుకుంటానని.. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే.. అనే విషయాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ఎస్ఎస్‌బీ (సశాస్త్ర సీమా బల్, ఎస్ఎస్‌సీ జీడీ అంటే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ)లో ఉద్యోగాన్ని సాధించింది. ఎస్ఎస్‌బీలో ఉద్యోగం అంటే ప్రతినిత్యం క్రీడా మైదానంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు అలుపెరుగని వ్యాయామం చేస్తూ శరీరాన్ని చెమటతో తడిపి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరడం కోసం ఎన్నో ఆశలు.. కోరికలు.. విలాసవంత జీవితాన్ని పక్కనపెట్టి ఖాకీ దుస్తులు వేసుకోవాలన్న చిన్ననాటి కోరికను నెరవేర్చడం కోసం మొదట కాంపిటీషన్ పరీక్షలు విజయం సాధించి.. ఈవెంట్స్‌లో అన్నింటిలో ప్రథమ స్థానంలో నిలిచానని శ్రావణి తెలిపింది. ఫిజికల్ ఫిట్నెస్, ఇంటర్వ్యూలో చక్కని ప్రతిభ కనబరిచి ఉద్యోగాన్ని సాధించానని.. తాను ఉద్యోగం సాధించడంలో తమ తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని.. కన్నవారి ప్రోత్సాహంతోనే తాను ఎస్ఎస్‌బీ ఉద్యోగాన్నీ అవలీలగా అందుకున్నానని.. ప్రస్తుత సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం.. తల్లి, తండ్రి, గురువు, దైవం వీరిని అనుసరించాలని తమ విజయ రహస్యాన్ని బాహాటంగా తెలిపారు.

చిన్ననాటి నుంచి శ్రావణి విద్యాభ్యాసం..

తాను పుట్టింది గ్రామీణ ప్రాంతమైనప్పటికీ.. పెరిగింది మాత్రం కల్వకుర్తి పట్టణంలో కాబట్టీ తన విద్యాభ్యాసాన్ని ఫస్ట్‌క్లాస్ నుంచి పదో తరగతి వరకు కాకతీయ టెక్నో స్కూల్ కల్వకుర్తిలో పూర్తి చేశానని.. ఇంటర్మీడియట్ బైపీసీ సంకల్ప్ జూనియర్ కాలేజ్ మీర్పేట్ అల్మాస్గూడలో పూర్తి చేసినట్లు ఆమె తెలిపింది. డిగ్రీ బీఏ కోటి ఉమెన్స్ కాలేజీలో పూర్తి చేశానని.. పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో హిస్టరీ పూర్తయిందని శ్రావణి తెలిపారు. పీజీ పూర్తి అయిన వెంటనే ఎస్ఎస్‌బీలో కానిస్టేబుల్ ఉద్యోగం రావడం పట్టలేని సంతోషంగా ఉందని.. ఏనాటికైనా ఏసీపీగా ఉద్యోగం చేసి తీరుతానని ఆమె తన మనసులోని చిరకాల కోరికను బహిర్గతం చేసింది.





పోలీసుల అదుపులో బ్యాంకు దోపిడీదారులు.



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో గత వారంలో వరుస సెలవులు ఉన్న సందర్భంలో యూనియన్ బ్యాంక్ బ్యాంకుకు దోపిడీకి ప్రయత్నించిన విఫలమైన వారిని ఎట్టకేలకు పోలీసులు గుర్తించారు. వనపర్తి పట్టణ సమీపంలో గల మెట్‌పల్లి గ్రామానికి చెందిన ఐదుగురు ఒక కారు ఏర్పాటు చేసుకుని దొంగతనం ప్రయత్నంకు పాల్పడినట్లు పోలీసుల ద్వారా తెలుస్తుంది. ఇట్టి టీంలో ఐదుగురు సభ్యులు, వారిలో ఒక మహిళ కూడా ఉండడం విశేషం. వీరు డిసెంబర్ 25 తేదీ రోజు, మరుసటి రోజులలో కారు తీసుకుని రెక్కీ నిర్వహించి, ఇట్టి బ్యాంకు దోపిడీకి ప్రయత్నించినట్లు తెలిసింది. ఇట్టి దోపిడీ ప్రయత్నానికి ప్రధాన సలహాదారుగా మహిళలు అని తెలుస్తుంది. ఈ మహిళ యూట్యూబ్‌లో బ్యాంకులో దోచిన సందర్భాలను వీడియోలు చూసి అదేవిధంగా ప్రయత్నించినట్లు పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. ఆత్మకూరు, అమరచింత వచ్చిన సందర్భాలలో గస్తీలో ఉన్న పోలీసులు, ఆత్మకూరు చౌరస్తాలో ఉన్న పోలీసులు అనుమానితులుగా ఫోటోలు తీయడం జరిగింది. వీరిని ముఖ్యంగా పట్టుకోవడానికి ఉపయోగపడిన సాంకేతిక సహాయం అమరచింత టవర్ లోకేషన్ డంపు ద్వారా వివిధ తేదీల్లో రాత్రి సమయాల్లో ఎవరెవరు మాట్లాడింది, ఆ సమీపంలోని లొకేషన్‌తో ఫోన్లను వివరాలు సేకరించి వాటి ద్వారా వీరిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇటి దోపిడీకి ప్రయత్నించినది ఒప్పుకున్నట్లు వారు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం రాత్రి అందాజా ఏడు గంటల సమయంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి ఐదుగురిని తీసుకొని వచ్చి వైద్య పరీక్షలు చేసుకుని, తిరిగి స్టేషన్‌కు తీసుకు వెళ్లినట్లు సమాచారం. పూర్తి వివరాలు సోమవారం ప్రకటిస్తామని పోలీసులు తెలిపారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నూతన రేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె ఐదు రోజులు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రభుత్వం,అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉపాధి లేక హమాలీ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని అన్నారు. కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ అధికార యంత్రాంగం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. నూతన రేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందని అన్నారు. అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు రేపు జరగబోయే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ , నరేష్, చిన్న నందకిషోర్,టీ. గోవిందు, ఆంజనేయులు , సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి, ఊట్కూర్‌కు చెందిన ఒకరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మక్తల్ నియో జకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు ఆదివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

• పీ.ఎస్.ఐ గాయత్రి

నవతెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పీ. ఎస్.ఐ గాయత్రి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు బ్రీత్ అన లైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని , మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

విక్టరీ వెంకటేశ్‌ను కలిసిన హర్షద్

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ హర్షద్ తన అభిమాన హీరో విక్టరీ వెంకటేష్‌ని శనివారం రాత్రి కలిసి తను గీసిన రామానాయుడు చిత్ర పటాన్ని హర్షద్ విద్యార్థులు ఆనంద్ అనిల్‌తో కలిసి అందించారు. ధన్వాడ కు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు హర్షద్‌ఖాన్ ప్రస్తుతం మండలంలోని బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ చాలామంది విద్యార్థులను డ్రాయింగ్ నైపుణ్యాలను పెంపొందించారు. కొందరు బిజ్వార్ విద్యార్థులు జేఎన్టీయూలో బీ.ఎఫ్.ఏ చదువుతున్నారు. తన అభిమాన హీరో వెంకటేష్‌తో తన ప్రియమైన విద్యార్థులకు పరిచయం చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విక్టరీ వెంకటేష్ గ్రామీణ విద్యార్థులలో చిత్ర నైపుణ్యాలను వెలికి తీయుటలో హర్షద్ కృషిని నైపు ణ్యాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. ఆదివారం ఊట్కూర్‌లోని భరత్ నగర్ లో ఇంటి ఇంటికీ తిరిగి ఎలాంటి తప్పులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకా రం సర్వే నిర్వహించడం జరుగు తుందని సర్వేయర్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ పరిధిలో ఉన్న ఇంద్రమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి తప్పు లేకుండా ఇంటింటికీ వెళ్లి సర్వేలోని అంశాలను పరిశీలించి ఇంట్లో యజమానులకు కుటుంబ సభ్యులకు సమాచారం అడిగి తెలుసుకుని నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రథయాత్రను జయప్రదం చేద్దాం : ఎమ్మార్పీఎస్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఆదివారం గద్వాల పట్టణంలో లక్షడ ప్పులు.. వెయ్యి గొంతులు రథ యాత్ర విజయవంతానికి ఎమ్మార్పీఎస్ అను బంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. జిల్లా కళామండలి అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జీ స్వామి మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మూడు రోజులపాటు జరగబోయే లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల కళామండలి రథయాత్రను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అను బంధ సంఘాల నాయకుల సహకారంతో లక్ష డప్పులు వెయ్యిగొంతుల కళామండలి రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్ మాదిగ, కళామండలి గౌరవ జిల్లా అధ్యక్షులు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాలో కోత విధించడం తగదు

• ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి

నవతెలంగాణ - నారాయణపేట



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు.. రైతు భరోసా రెండు పంటలకు రూ.15 వేలు రైతు ఖాతాలో జమ చేయాలని ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా రూ.15 వేలు కాకుండా రు.12 వేలకు కుదించడం రాష్ట్ర రైతంగానికి అన్యాయం చేయడమే తప్పా మరొకటి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఎలాంటిదో ఇట్టే అర్థమవుతుందన్నారు. కౌలు రైతుల ఊసే ఎత్తలేదని, కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు. రైతు పండించిన 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని ఒక్క వరి సన్న రకానికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. రైతు భరోసా రూ.15 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఎకరలోపు ఉన్న ప్రతి కుటుంబానికి రు.12 వేలు అమలు చేయాలని కోరారు.

ఎస్ఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

• సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ముందర సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. ఈ సమ్మెకు ఆదివారం సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామా రెడ్డి సంఘీభావం మద్దతు తెలిపి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఎస్ఎస్ ఉద్యోగుల సమస్యలపై చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును పాలకులు అపహాస్యం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు పరచాలని కోరారు.

ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన..

రైతులకు చెక్కుల అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చెక్కులను అందజేశారు. 46 మంది రైతులు భూములు కోల్పోతే మూడో విడతగా 23 మంది రైతులకు రూ.1,95,23,960 నష్టపరిహారం ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో కృష్ణమ్మ వరదలతో ముంపునకు గురైన రేకులపల్లి గ్రామం సమీపంలోని జెన్కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగిందని, దాదాపుగా 46 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్య మైన కరెంటు సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. జెన్కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పో యిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఏడు లక్షలు కూడా తక్కువని, ప్రస్తుత భూమి విలువ ధర రూ.30, 40 లక్షల విక్రయం అవుతుందని, మీ త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనని కొని యాడారు. మూడో విడతలో భాగంలో రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులకు 23 మందికి అక్షరాలా ఒక్క కోటి తొంబై ఐదు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. అదేవిదంగా మిగిలిన రైతులకు త్వరలోనే వస్తాయని తెలిపారు. మీ త్యాగంతోనే విద్యుత్, సాగునీటి సరఫరా అవుతుందని, గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున మీకు ధన్యవాదాలని రైతులను అభినందించారు.ఈ కార్యక్ర మంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములు, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మా జీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పీటీసీ రాజ శేఖర్, మాజీ దేవాలయ చైర్మన్ సతీష్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, గోపి రెడ్డి, హనుమంత్ రెడ్డి, కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, కాంబ్లె, నాగేంద్ర యాదవ్, రామాంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు .



జిల్లా వ్యాప్తంగా.. పోలీస్ ఆక్ట్ అమలు : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా జనవరి 31 వరకు 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లా లో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారితీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని, సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లం ఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్షార్హుల వుతారని పేర్కొన్నారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.



కార్మికులను చర్చలకు ఆహ్వానించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - అయిజ రూరల్

ఐదు రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం అయిజ మండల కేంద్రంలో హమాలీల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌర సరఫరా శాఖలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఐదు రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్నారని ప్రభుత్వం ఇప్పటివరకు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి, నూతన రేట్ల జీవోకు సంబంధించిన విడుదల చేయలేదని విమర్శించారు. ఒప్పందం చేసుకున్న హామీలను అమలు పరచకపోవడం అంటే కార్మిక వర్గం యొక్క ప్రజాస్వామిక హక్కులపై దాడి చేయడమేనని అన్నారు. ఉత్పత్తికి సంపదకు మూలమైన కార్మిక వర్గాన్ని విస్మరించిన నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు కాల గర్భంలో కలిసి పోయాయని అన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని లేని పక్షంలో కార్మిక వర్గ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు . ప్రభుత్వం నూతన రేట్ల కు సంబంధించిన జీవో విషయంలో ఎందుకు ఆలస్యం చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య బాధ్యత రాహిత్య విధానాలకు వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన కలెక్టర్ కార్యాలయల ముట్టడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఈశ్వర్ శ్రీనివాస్ పెదరాముడు నాగరాజు భీమన్న వీరేశ్ తిరుమల్ లక్ష్మన్న నరసింహులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - ధన్వాడ



ఈ నెల 3 నుంచి 4 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ , విద్య వైజ్ఞానిక ప్రదర్శన లో కొండాపూర్ గిరిజన గురుకులం కి చెందిన 8వ తరగతి ఆర్ ప్రవీణ్ సైన్స్ టీచర్ జీ. అనిల్ సింగ్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఆర్గానిక్ ఫార్మింగ్ అట్ హోమ్, నేచురల్ ఫామింగ్ అనే అంశానికి జూనియర్ విభాగంలో మొదటి బహుమతి అందుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. 9వ తరగతికి చెందిన ఎం సాయి కిరణ్ సైన్స్ టీచర్ తిమ్మప్ప ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ కో ఫ్రెండ్లీ వాటర్ హార్వెస్టింగ్ సోలార్ రోడ్, రిసోర్స్ మేనేజ్మెంట్ అనే అంశానికి సీనియర్ విభాగంలో మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజారామ్ తెలిపారు. ఈ ప్రదర్శనలకు పాఠశాల కళాశాల సైన్స్ టీచర్లతో పాటు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ గోపీనాయక్ సహకరించారని, ఈ నెల మహబూబ్‌గర్ జిల్లా జడ్చర్ల ఎస్వీకేఎంలో ఈ నెల 7 నుంచి 9 జరిగే రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మానక్ అవార్డు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకులాల కార్యదర్శి సీతా మహాలక్ష్మి , రీజినల్ ఆఫీసర్ కళ్యాణి అభినందించారు. కొండాపూర్ గిరిజన గురుకులం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబ్యా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

రైతు భరోసాలో కోత విధించడం దుర్మార్గం

• బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నట్టేట ముంచారని, రైతు భరోసాలు కోత విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు స్వర్ణ యుగం, కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీటి గోస. కాంగ్రెస్‌ని నమ్మి మోసపోయిన రైతుల ఉసురు రేవంత్ రెడ్డికి తగులుతుందన్నారు. ఎన్నికల ముందు ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రస్తుతం రూ.12 వేలకు కుదించి కోత పెట్టి రైతులను నట్టేట ముంచింది అని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ వేదికగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే రైతులకు అనేక పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలు నట్టేట ముంచడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సిగ్గు.. నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదు .. నాలుగవ విడత రుణమాఫీ బటన్ నొక్కినా ఇంకా అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, మాధవ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ ఫ్రెండ్లీ బాలల న్యాయ సేవల పథకం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, అవమానాలు ఎదురైన చిత్తశుద్ధితో సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించేందుకు తమవంతు బాధ్యతగా పనిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచనల మేరకు జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాలు వంటి అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్నేహ పూర్వకమైన బాలల న్యాయ సేవల పథకం 2024 ప్రకారం బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం న్యాయ మూర్తి రాలు నారాయణపేట జిల్లాలో ఏర్పాటు అయినటు వంటి చైల్డ్ ఫ్రెండ్లీ స్కీం న్యాయ సేవలు విభాగం యొక్క బాధ్యతలను 2025 సంవత్సరం మొత్తం చేపట్టాల్సిన కార్యక్రమాల పట్టికను ఆ విభాగం ద్వారా ప్యానెల్ లాయర్స్ , పారా లీగల్ వాలంటీర్స్ కీ ఎలాంటి పనులు చేయాలి, గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎవరెవరితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా, వివిధ సంస్థలతో ఏ విధంగా సహకారం తీసుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబలైజషన్ ఆఫీసర్, రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 భారత రాజ్యాంగంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉంది. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఈ చట్టంలో సవరణలు చేయవచ్చు. చట్టం అమలు కోసం కేంద్రం, రాష్ట్ర, స్థానిక సంస్థలకు నిర్దిష్ట బాధ్యతలను నిర్దేశిస్తుంది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తురాలు, కమ్యూనిటీ మొబైలిజషన్ ఆఫీసర్, రాజేందర్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే.లక్ష్మీపతి గౌడ్, ఎన్.నాగేశ్వరి, కమిటీ మెంబర్స్ ప్యానల్ అడ్వకేట్లు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పఠనం మనిషిని పరిపూర్ణుడిని చేస్తుంది

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

జోగులాంబ గద్వాల :



పఠనం మనిషిని పరిపూర్ణుడిని చేస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని అంధుల అక్షర ప్రదాతను స్మరించు కుంటూ అయన జయంతి సందర్భంగా భారీ కేక్‌ను అంధుల సమ క్షంలో కట్ చేసి ఆనం దాన్ని పంచు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందులకోసం అక్షరాన్ని నిర్మించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిలీని ప్రతి మనిషికి కొత్త విషయం తెలుసుకోవడం అనేది మానవ నైజం అని పఠనం మనిషిని పరిపూర్ణతను ఏర్పరుస్తుందని, ప్రతి విషయం పఠనం ద్వారానే ఏర్పడుతుందని , ఆ విషయం గ్రహించిన లూయిస్ బ్రెయిలీ స్వయ ంగా అంధు డవడం వల్ల ప్రత్యేక విధానంలో చేతి వెళ్ళ స్పర్శతో అక్షరాలను చదివే విధానాన్ని కనుక్కొని కోట్ల జనాలకు అక్షర ప్రధాతగా నిలిచిన గొప్ప వ్యక్తి లూ యిస్ బ్రెయిలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పూడూర్ కృష్ణ, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రాజశేఖర్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, గోవింద్, ప్రభాకర్ గౌడ్, ధర్మా నా యుడు, నాగేంద్ర యాదవ్, రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం..

మధ్యాహ్న భోజనం అందించాలి : ఎంఈఓ

నవతెలంగాణ - ధరూరు



మండల కేంద్రంలోని కేజీబీవీ ధరూర్ పాఠశాలను ఎంఈఓ రవీందర్ బాబు మధ్యాహ్న భోజనం సమయంలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం.. మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట వారికి పలు సూచించారు. అదేవిధంగా స్టోర్‌రూమ్‌లోనే సరుకులను పరిశీ లించి గడువు ముగి సిన వాటిని గుర్తించి వాటిని తిరిగి పంపించాలని సూచి ంచారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నందిన్నె ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి మండలంలోని నందిన్నే గ్రామంలోని గోకరసాబ్ ఉర్సు సందర్భంగా గద్వాల్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నందిన్నె ప్రకాశ్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నందిన్నె ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 'ఎన్‌పీఎల్' క్రికెట్‌ను ప్రారంభించారు . నందిన్నె గ్రామం మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు , మాజీ ఉప సర్పంచ్ దుబ్బ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ ఆడే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయనాయుడు, దుబ్బన్న, యుగనంద నాయుడు, సవరమ్మ పూజారి, భీమేషు, నందిన్నె యువకులు, మాజీ క్రికెటర్లు పాల్గొన్నారు.